15

# సిద్ధపాటు కాలము

(మత్తయి 3-4:11; మార్కు 1:1-13;
లూకా 2:40-4:13; యోహాను 1:19-28)

## I. నజరేతునందు నిశ్శబ్ద సవంత్సరాలు.

ముప్ఫై సవంత్సరాలవరకు ప్రభువైన యేసు గృహం నజరేతులోనే. యూదయ, యెరూషలేములోని నాగరికులైన యూదులవలన ఆ గ్రామము తృణీకరింపబడింది. గుర్తింపులేని ఆ స్థలంనుండి ఆయనయు ఆయన శిష్యులును వచ్చియున్న కారణాన, తృణీకార భావంతో నజరేయులు అని పిలువబడ్డారు.

**1. సువార్తలయొక్క వశములోనున్నవి.** – తన ఊయల చుట్టు కూడియున్న ధనానికి వేరుగా లేక భిన్నంగా, ఆయన పరిచర్య, ఆయన సిలువ ఈ ముప్ఫై సంవత్సరాలు నిశ్శబ్దంగా ఉన్నాయి. దైవ ప్రేరేపణ లేనివారు జీవిత చరిత్రను ఈ విధంగా వ్రాయరు. పసితనపు సంఘటనలలోను, చిగిరిస్తున్న ప్రతిభాశాలి, బాల్య దినాల్లోను ఎక్కువ కాలం గడుపుతూ ఉంటారు. దైవ ప్రేరేపితులుకాని (apocryphal) సువార్త రచయితలు ప్రభువైన యేసు యొక్క ఆరంభ సంవత్సరాలలో ఈలాటి తత్వాన్ని కనుపరచారు. భయ సూచకములతోను, తొలి ఫలములైయున్న అద్భుతములతోను ఆయన్ను గౌరవించాలని, ఘనపరచాలనే ఉద్దేశింపబడినా నిజంగా ఆయనను అవమానపరచడమే జరిగింది. సువార్త రచనలు హద్దుల్లో ఉండడంలో వాటి సందేశం వాస్తవమైయుందనియు, వాటి రచయితలు దైవ ప్రేరేపితులన్నదానికి రుజువైయుంది.

**2. విద్యకు సంబంధించిన ప్రభావాలు.** – ప్రభువైన యేసు సోమరితనంలోగాని, పరిజ్ఞాన లేమిలోగాని ఎదిగినవాడు కాడు. ఆయన వడ్రంగపు పని చేశారు, వడ్రంగి కుమారుడనబడ్డారు (మత్తయి 13:55; మార్కు 6:3). ప్రతి యూదుడు ఏదో యొక వృత్తి నేర్చుకోవలసియుంది. గ్రామీణులు వ్రాయను, చదవను నేర్చుకొన్నవారైయుంటారు. ఆయన విద్యాభ్యాసాన్నిగూర్చి యోహాను 7:15లో చెప్పబడిన సంగతి: ఆయన రబ్బీల తర్ఫీదు పాఠశాలల్లో చదవలేదనేదే; మనం అనే విధంగా ఆయన కాలేజి విద్యార్థి కాడు. తన మాతృ భాషయైన అరామి, ఆది లేఖనాల భాషయైన హెబ్రీ; సాహిత్యపు భాషయైన గ్రీకు అనే మూడు భాషలతో ఆయనకు పరిచయం లేదనడం సరికాకపోవచ్చు. లేఖనముల సంపూర్ణ ప్రతి కలిగియుండలేనంత పేదవాడుగా ఉన్నా, గ్రామపు సమాజ మందిరం దాన్ని ఆయనకు అందుబాటులో ఉంచియుండవచ్చు. వడ్లవాని గృహంలోనే ప్రత్యేకమైన

భాగాలు  సొంతగా ఉండే అవకాశం కూడా ఉంది.

**3. యెరూషలేమును ఆయన సందర్శించడం.** – ఒక ప్రధానమైన విద్యా విధానం లూకా 2:46–51లో ప్రస్తావించబడింది. ఆయన తల్లిదండ్రులనబడినవారు ప్రతి పస్కా పండుగకు యెరూషలేము వేళ్లేవారు. హెచ్చుగా చరిత్రకు సంబంధమున్న దేశంగుండా వారు ఎనభై మైళ్లు ప్రయాణం చేసేవారు. తన ప్రజలచే ప్రధాన నగరంగా యోరూషలేము ప్రేమింపబడినట్టు మరి ఏ ప్రధాన నగరం ప్రేమింపబడలేదు. దాదాపు యిరవై దేశాలనుండి, అన్ని భాషలు మాట్లాడే యాత్రికులు, వీధుల్లో కిక్కిరిసి నిలబడి, దేవాలయంలో మూగి యుంటారు. తెలివైన, అక్కరగల లేక మనఃపూర్వకమైన బాలునికి అదే విద్యాభ్యాసంగా ఉంటుంది. ఈ ముప్ఫై సంవత్సరాల అస్పష్టత అనే ముసుగు ఒక్కసారే తీయబడింది. యూదుల బాలునికి పన్నెండేండ్ల ప్రాయం, మలుపు తిరిగే బిందువుగా ఉంటుంది. పన్నెండేడ్లప్పుడు ఒక వృత్తి నేర్చుకొనడానికి ఆరంభించాడు; "ఎదిగినవాడని" మనం అంటాం; తన తండ్రిచే యికను ఏమాత్రం అమ్మబడడానికి వీలులేని వయస్సు; ఎడమ చేతికిని, కన్నుల నడుమను ధర్మశాస్త్రపు విధులను బాసికములవలె కట్టుకున్నవాడై, "ధర్మశాస్త్రపు కుమారుడుగా" పిలువబడతాడు. విమర్శనా బుద్ధిగల ఈ  వయస్సులో ప్రభువైన యేసు తన తొలి ప్రయాణాన్ని యోరూషలేమునకు చేసినట్టున్నారు. ఆయన వారితో లేకపోయినప్పుడు నెళవైనవారు ఒకరోజు ప్రయాణమంత దూరం యింటి ముఖం పెట్టారు. తిరిగి వచ్చి, ఒక దినమంతా ఆయన తల్లిదండ్రులు యెరూషలేములో ఆతురతగా వెదకినట్టున్నారు. కడకు ఆయన్ను కనుగొన్నారు, వీధి పిల్లలతో కాదు; స్థలాలు చూడడంలో కాదు, కాని దేవాలయంలో, ధర్మశాస్త్ర ప్రావీణ్యుల మధ్యను, వారి మాటలు వింటూ, వారిని ప్రశ్నలనడుగుతున్నట్టు కన్పించాడు. "మీరేల నన్ను వెదకుచుంటిరి? నేను నా తండ్రి పనులమీద నుండవలెనని మీరెరుగరా?" (లూకా 2:49) అని ఆయన పలికినట్టు రికార్డు చేయబడిన తొలి మాటలైయున్నాయి. తన జీవితమంతటికి అవే కీలకమైన మాటలైయున్నాయి.

తన దైవికమైన స్వభావాన్ని, వ్యక్తిత్వాన్ని ఆయన ఎప్పుడు, ఎలా గుర్తించాడన్న సంగతిని మనం అడగకుండ ఉండలేం. తటాలున ఆయనకు ఆ తలంపు కలిగిందా, లేక సాధారణమైన బిడ్డలో ఎదిగేకొలది క్రమేణా వ్యక్తిత్వపు ఎరుక జరిగిందా? తన జనన సందర్భంగా జరిగిన వింతలను గూర్చి యింటి వాతావరణంలో మాట్లాడుకునేటప్పుడు కలిగిందా లేక తనలో తనకే అది కలిగిందా? ఈలాటి ప్రశ్నలు మన లోతుకంటెను, బయలుపరచబడిన దానికంటెను మనలను తీసికొనిపోతాయి. ఏదియెలాగున్నా, పన్నెండేండ్ల ప్రాయంలో మాత్రం తన దైవికమైన తండ్రిని గూర్చి పూర్ణంగా గుర్తెరిగిన విషయం స్పష్టంగా ఉంది.

**4. నిశ్శబ్ద సంవత్సరాల పాఠాలు.** – బహిరంగ విధానంలో ప్రభువైన యేసు తన తండ్రి పనులమీద ఉన్నది మూడేండ్ల కాలంపాటు మాత్రమే; అయినా, జన సమూహాలకు బోధించినప్పుడుగాని, లేదా మన పాపముల కొరకు మరణించినప్పుడుగాని, ఆయన ఎలాగు తండ్రి చిత్తాన్ని నెరవేర్చారో, అలాగే ఆ నిశ్శబ్ద సంవత్సరాలలో కూడా జరిగించారు. తానేమైయున్నాడో అనేదాన్ని బట్టి ప్రభువు చేసినది కొలవబడింది; ముప్ఫై ఏండ్ల

ఎదుగుదలలో తానేమిగా రూపొందారో అదే తానైయున్నాడు. ఆయన "జ్ఞానమందును వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను" (లూకా 2:52). లోకానికి కావలసిన అత్యవసరత శీలం; అలాటి పురుషత్వానికి సిద్ధపడడంలో నజరేయుడైన యేసు మరుగుగా ఉన్న సంవత్సరాలలో ఏదియు వ్యర్థం చేయబడలేదు.

## II. స్నానికుని పరిచర్య.

**1. ప్రవచన ఉజ్జీవం.** – బహిరంగపు ప్రవచనం వచ్చి రమారమి నాల్గు శతాబ్దాలు గతించి పోయాయి. యెషయావలె (40:3), హెబ్రీయులు చివరి ప్రవక్త మెస్సీయాకు ముందు వచ్చేవాని గూర్చి ప్రవచించాడు (మలాకీ 4:5, 6), ప్రకటింపబడడంలోను, తిరిగి అతని జన్మలోను యోహాను ఆ ముందుగా వచ్చేవాడిగా సూచింపబడ్డాడు. అతని జననము, సున్నతి అనే వివరాలు జరిగిన పిమ్మట, తాను ముప్పై సంవత్సరాలలో జరిగించినది యావత్తు ఒకే వచనంలో సూచింపబడింది (లూకా 1:80). తన జన్మనుండి అతడు నాజీరు చేయబడినవాడై[1] ఉండాలి (లూకా 1:15; సంఖ్యా 6:1-5 పోల్చి చూడు); అతడు అరణ్యములో ప్రత్యక్షమైనప్పుడు హెబ్రీ ప్రవక్తయొక్క ముతక దుస్తులను ధరించాడు. అతని దీర్ఘకాలపు ఒంటరితనం దేహశిక్ష విషయంలోను, ఆనాటి జనుల పాపాల విషయమైన పూర్ణ ధ్యానముతోను, మెస్సీయా ఆయన రాజ్యము దర్శనములతోను గడిపినట్టుంది. అతడు పట్టణాలను ఎన్నుకోలేదు, కాని అరణ్యంలోను, యొర్దాను ప్రాంతంలో అల్ప సంఖ్యాకులు స్థిరపడిన భాగాల్లోను ప్రసంగించాడు.

**2. తన పరిచర్య ప్రభావం.** – ఏభై ఏండ్ల పరిచర్యలనేకములకంటెను తన రెండేండ్ల పరిచర్యలో అతడు ఎక్కువగా సాధించగలిగాడు. అతడు "ఏ అద్భుతమూ చేయలేదు" (యోహాను 10:41), కాని సత్వరములో దేశమంతా తన కాళ్లవద్దకు వచ్చింది. కేవలం మొరటుగా ఉండే గ్రామీణ ప్రజలు మాత్రమే కాదు; ఈ రెండవ ఏలీయా యొక్క (సందేశాన్ని) వినడానికి ప్రధాన నగరంనుండి శాస్త్రులు పరిసయ్యులు సహా తన యొద్దకు వచ్చారు. తమ ఆత్మలకు వర్తమానం యిచ్చే ఒక మనిషి అక్కడ ఉన్నట్టు కనీసం జనులు భావించారు. ఆనాటి బోధకులవలె అతడు నాణెముల ముద్రణ, ఎనైస్, క్యామిన్ అనే మొక్కల విషయంలోను, తమ రక్ష రేఖలను విశాలపరచడంలోను, సబ్బాతు దినపు ప్రయాణం వగైరా విషయాల్లో అతడు జోక్యం పుచ్చుకోలేదు. వ్యర్థమైన దానినుండి వాస్తవాన్ని అనుసరించేలా జనులకు పిలుపునివ్వడమే అతని పనిలో భాగమైయుంది. రాణువవారి యొక్క దౌర్జన్యాన్ని, సుంకరులు కొల్లగొట్టడాన్ని, పరిసయ్యులయొక్క వేషధారణను, అందరి స్వార్థపరత్వాన్ని అతడు ఖండించాడు (లూకా 3:10-14).

**3. రాజ్యం సమీపంగా ఉంది.** – యోహాను యొక్క పరిచర్య దానికదే ముగిసిపోలేదు. అది సిద్ధపాటుకు సంబంధించింది. "పరలోకరాజ్యము సమీపించినది, మారుమనస్సు పొందుడి" (మత్తయి 3:2; 4:17; మార్కు 1:14బి, 15లను కూడా చూడు) అనేది దాని భారమైయుంది. తాను క్రీస్తునుకానని, ముందుగా పంపబడిన ఒకని శబ్దమేనని అతడు చెప్పుకున్నాడు (యోహాను 1:19-23). "మారుమనస్సు" విషయమై "పాపక్షమాపణ"

నిమిత్తము బాప్తిస్మమనే సందేశాన్ని అతడు నొక్కి చెప్పాడు; అదే సమయంలో, "రాబోయేవానియందు," పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చు వానియందు విశ్వసించునట్లు జనులకు పిలుపునిచ్చాడు (మార్కు 1:7, 8; అపొ. 19:4తో పోల్చి చూడు). నిద్రావస్థలో ఉన్న (జనాన్ని) దేశాన్ని మేల్కొలిపి, దాని మనస్సాక్షిని రేపి, మెస్సీయాను గూర్చి దాని ఆశాజ్యోతిని వెలిగింపజేసి, అది మొదట తనయందు కేంద్రీకృతమైయుండగా, దానిని ప్రభువైన యేసువైపుకు మళ్లించినదే – తన క్లుప్తకాల పరిచర్య.

**4. (ప్రభువైన) యేసు బాప్తిస్మం.** – యేసు బాప్తిస్మంతో శిఖరాగ్రం వచ్చింది. పాపభరితులైన గుంపులతోపాటు, ఒకరోజు పాపరహితుడైన మరియ కుమారుడు వచ్చారు. అంతకు ముందు వారెప్పుడైనా కలిసికొన్నారో లేదో మనకు తెలియదు. మెస్సీయాగా యోహాను ఆయనను యింకా ఎరిగియుండలేదనడం నిశ్చయం (యోహాను 1:31–34). పరిసయ్యులను, రాజును సహితం ఎదుర్కొనగల సింహంలాటి ప్రవక్త, యేసు యొక్క సాటిలేని మానవత్వం ముందు పూర్ణ వినయంతో వంగిపోయాడు: "నేను నీ చేత బాప్తిస్మము పొందవలసినవాడనైయుండగా నీవు నా యొద్దకు వచ్చుచున్నావా?" (మత్తయి 3:14) అంటూ ఆయనను నివారింప జూచాడు. యేసు యొక్క బాప్తిస్మం మనవలె "మారుమనస్సు విషయమైనదో," "పాపక్షమాపణకొరకైనదో" కాదు. అయినా అటు ప్రభువునకును, యిటు యోహానుకును అది అత్యంత ప్రాముఖ్యమైనదైయుంది. యోహానుకు తెరువబడిన ఆకాశము, దిగివచ్చిన ఆత్మ, దైవిక స్వరము, "ఈయన నా ప్రియకుమారుడు" (మత్తయి 3:17) అని వచ్చింది. – ఆయన మెస్సీయా అనే సందేహాన్ని పోగొట్టింది, ఆయన యెదుట అతడు తగ్గాలి అనేది గ్రహింపు అయ్యింది. మనకువలె ప్రభువైన యేసుకు జీవితంలో మంచిగానో, చెడుగానో మారిన స్థితిని బాప్తిస్మంలో గుర్తు పెట్టబడింది, ఆత్మ ప్రసాదింపబడింది; దైవికమైన ఆయన కుమారత్వం అంగీకరింపబడింది. "నీళ్లలో ముంచబడడానికి ముందు పరిశుద్ధుడు పవిత్రుడుగనుక, ఆయన పైకి లేపబడినప్పుడు అధిక మహిమతోకూడిన ముఖముతో ఆయన లేచియుండవచ్చు. ఆయన గత జీవితం ముగించబడింది; క్రొత్త యుగం ఆరంభించబడింది. నూతన జీవితంలో ప్రవేశించడానికి అది నిజమైన క్షణమైయుండి ఉండవచ్చు. యొర్దాను నదిలో గత సంవత్సరాలు పాతిపెట్టబడ్డాయి. మనుష్య కుమారుడైన యేసుగా ఆయన ఆ నీళ్లలో ప్రవేశించారు, దేవుని క్రీస్తుగా ఆయన నీళ్లలోనుండి లేచాడు."[2]

**5. శోధన.** – తన గొప్ప పరిచర్య అనే ఒడ్డున ప్రభువైన యేసు నిలిచియున్నారు. ముప్పై సంవత్సరాలుగా ఉన్న ఆయన మానవ స్వభావం గుండా దేవుని సాధనంగా ఉండడానికి ఆయన పూర్ణంగా పెదిగారు. ఆయన ప్లాన్లు కూడా అలాగే పరిపక్వమయ్యాయి. అంతవరకు వాటిని కొనసాగించడానికి ఆయనకు ధైర్యం ఉంటుందా? శోధన అనేది అలాటి ప్రశ్నకు జవాబు యివ్వవలసియుంది. యూదులు కనిపెట్టుతున్న ఆశ్చర్య కార్యాలను జరిగించే రాజకీయ మెస్సీయాలో దీని మూలం కన్పిస్తుంది. ప్రభువైన యేసును శోధకుడు (వెలుపటనుండి) బహిరంగమైన రూపంలో వచ్చాడా లేక అంతరంగంలోని పాపపు సలహాలతో తరచుగా విజయవంతంగా మనపై పడినట్టు, వాడు ఆయనపై పడ్డాడా? అది మనమెన్నడు తెలిసికోలేం. మూడు రూపాలుగా శోధనలు వచ్చాయని మాత్రం

మనకు తెలుసు.

**ఎ. శరీర సంబంధమైన ఆశల ద్వారా. -** "ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుము" (మత్తయి 4:3; లూకా 4:3) అనే శోధన. (1) తన తండ్రి భద్రతయందు అపనమ్మిక పుట్టించడం, (2) అద్భుతాలు చేయగల శక్తిని తన స్వార్థంకొరకు వినియోగించ సంబంధించినది. అయితే, "పరిచర్య చేయుటకేగాని, పరిచర్య చేయించుకొనడానికి" (మత్తయి 20:28; మార్కు 10:45), ప్రభువు ఆసక్తిని స్వార్థపరమైన కోర్కెలను నెరవేర్చుకొనడానికి ఆయన ఉపయోగించుకొనడానికి సిద్ధపడలేదు.

**బి. దేవునియందలి ఆయన నమ్మిక ద్వారా. -** ఏదో యొక దేవాలయపు శిఖరమునుండి "క్రిందికి దుముకుము" (మత్తయి 4:6; లూకా 4:9). దేవుని భద్రతయందు అపనమ్మికలేని వారు జనసమూహాన్ని ఆశ్చర్యచకితులనుగా చేయడానికి ఆయన భద్రతను రుజువు చేసికోరు.

**సి. ఏలుబడికొరకైన ఆయన ప్లానులద్వారా. -** యేసే మెస్సీయా. ఆయన భూలోకాన్నంతటిని ఏలాలి. "సాగిలపడి నాకు మ్రొక్కుము" (మత్తయి 4:9; మత్తయి 4:7ను కూడా చూడు). ఆత్మ సంబంధమైన మార్గాల ద్వారా నెమ్మదిగా విజయం సాధించడానికి ఆగకు. మాంస యుక్తమైన ఆయుధాలను వినియోగించుకో. నీ జనుల భూసంబంధమైన ఆశలకు అనుకూలంగా ఉండు. నీవు సాధించలేని సింహాసనాలు ఏమి ఉంటాయి? ఈ శోధనకే మహమెట్ లోబడడం జరిగింది – అతడు కత్తి దూసినప్పుడు, సంఘ బల ప్రయోగానికి తిరిగినప్పుడు తాను లోబడిన శోధన అదే.

(ప్రభువైన) యేసు విజయం సాధించారు. "శోధకుడు ఆయనను కొంత కాలం విడిచిపోయాడు" (లూకా 4:13; మత్తయి 4:11ను కూడా చూడు). అసూయతో కూడిన శాస్త్రులనే వ్యక్తులుగా, యూదా సెన్‌హెడ్రిన్ పన్నాగాలతో కఠోరమైన సిలువ మరణంకు విరుద్ధంగా శోధకుడు తిరిగి ప్రత్యక్షం కానున్నాడు. "మనవలె అన్ని విధములుగా శోధింపబడినను పాపములేనివాడుగా" నిలిచిన ప్రభువు స్థిరమైన ఆత్మను ఏ ఎదుర్కోలు నిలుపలేకపోయింది (హెబ్రీ. 4:15).

---

సూచనలు

[1]Or Nazirite. [2]See Cunningham Geikie's "*Life of Christ*," Vol. I., p. 413.